పట్టభద్రుల ఓటు ఇలా వేయాలి

భువనగిరి అర్బన్, మే 25 : వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఓటింగ్ ఈ నెల 27న జరుగనున్నది. ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎలక్షన్ కమిషన్ ఓటు హక్కు కల్పించింది. అయితే సాధారణ ఎన్నిలు, ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటింగ్‌లో తేడాలున్నాయి. చాలా మంది ఓటు వేసే విధానం తెలియక చేసే పొరపాట్లతో ఓటు చెల్లకుంటాపోయే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈవీఎం, వీవీ ప్యాట్స్ ఉండవు. కేవలం బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది. బ్యాలెట్ పేపర్‌ను జాగ్రత్తగా పరిశీలించి ఓటు వేయాల్సి ఉంటుంది.

ఓటింగ్ విధానం ఇలా..

- ఓటు వేయడానికి ఓటర్ స్లిప్‌తోపాటు ఏదైనా ఐడీ కార్డ్ తీసుకెళ్లాలి.
- పోలింగ్ కేంద్రంలో అధికారి బ్యాలెట్ పేపర్, పెన్ను ఇస్తారు. వాటినే ఉపయోగించాలి.
- బ్యాలెట్ పేపర్లో పోటీ చేసిన అభ్యర్థుల పేరు, పార్టీ, పక్కన బాక్స్ ఉంటాయి.
- ఎంత మంది పోటీచేస్తే అందరివి పేర్లు ఉంటాయి.
- పోలింగ్ అధికారి ఇచ్చిన పెన్నుతో 1,2,3,4,5.. అని ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేయాలి.
- మొదటి(1)ప్రాధాన్యతా ఓటు మాత్రం తప్పక వేయాలి.

ప్రాధాన్యం ఎలాగో చూద్దాం..

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మొత్తం 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అందులో ఆరుగురికి మాత్రమే ఓటు వేద్దామనుకుంటే.. బ్యాలెట్ పేపర్ పరిశీలించి అందులో మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలనుకుంటే ఫొటో ఎదురుగా ఉన్న బాక్సోలో 1 నంబర్ రాయాలి. మిగతా ఎంచుకున్న ఐదుగురి ఫొటోల ఎదురుగా ఉన్న బాక్సుల్లో 2,3,4,5,6 నంబర్లు వేయాలి. ఒకవేళ 1,2,3 నంబర్లు వేసిన తర్వాత 4వ నంబర్ మిస్ చేసి ఐదో నంబర్ వేస్తే ఆ ఓటు చెల్లదు. 1వ నంబర్ వదిలేసి మిగతా 2,3,4,5,6 నంబర్లు వేసినా ఆ ఓటు చెల్లుబాటు కాదు. బ్యాలెట్ పేపప్‌పై రోమన్ అంకెలను రాయకూడదు. ఒకటి, రెండు.. అని తెలుగులో కూడా రాయవద్దు. రైట్ మార్క్‌లాగా టిక్ చేయవద్దు. ఎక్కడా సంతకం పెట్టొద్దు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

● మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి

వలిగొండలో విత్తన దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏఓ అంజనీదేవి

వలిగొండ, మే 25 : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి హెచ్చరించారు. మండల కేంద్రంలోని శ్రీనివాస ట్రేడర్స్, బాలాజీ ట్రేడర్స్, అన్నదాత, రైతుసేవా కేంద్రాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన నిల్వలు, బిల్‌బుక్స్‌తోపాటు ఇన్‌వాయిస్‌లను పరిశీలించారు. రైతులు లైసెన్స్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో రసీదు తీసుకోవాలని సూచించారు. అక్రమంగా విత్తనాలు విక్రయించే వారి సమాచారాన్ని వ్యవసాయ అధికారులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఏ భువనగిరి దేవ్‌సింగ్ పాల్గొన్నారు.

రాష్ట్రపతి ప్రసంగంలో రావి నారాయణరెడ్డి సేవలను ప్రస్తావించాలి

భువనగిరికలెక్టరేట్, మే 25 : 1952లో జరిగిన మొదటి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లను సాధించి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన పద్మవిభూషణ్ రావి నారాయణరెడ్డి సేవలను రాష్ట్రపతి ప్రసంగంలో ప్రస్తావించాలని రావి నారాయణరెడ్డి సేవా సంస్థ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాసులు కోరారు. జూన్‌లో జరిగే 18వ లోక్‌సభ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంలో రావి నారాయణరెడ్డి జీవిత విశేషాలను షాలను ప్రస్తావించాలని కోరుతూ రావి నారాయణరెడ్డి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రపతి కార్యాలయానికి లేఖ పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్ఫూర్తిదాయకమైన రావి నారాయణ రెడ్డి జీవితం కొత్త పార్లమెంట్ సభ్యులకు ఆదర్శంగా ఉంటుందని కోరారు. కార్యక్రమంలో సేవా సంస్థ కార్యదర్శి రావి సుకేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పడాల భాస్కర్, కోశాధికారి తిరుమణిదాసు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాష్ట్రపతి కార్యాలయానికి లేఖను పంపుతున్న రావి నారాయణరెడ్డి సేవా సంస్థ సభ్యులు

సాదాసీదాగా చౌటుప్పల్ మండల సమావేశం

మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ సందీప్‌కుమార్

చౌటుప్పల్ రూరల్, మే 25 : మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో తీర్మానాలు ఏమీ చేయకుండా కేవలం గత సమావేశంలోని పనులపై సమీక్ష నిర్వహించారు. మండలంలో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని, కొనుగోళ్లు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని పలువురు ఎంపీటీసీలు అధికారులను కోరారు. నత్తనడకన సాగుతున్న ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆరోగ్య అధికారులను ప్రజాప్రతినిధులు కోరారు. సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సందీప్ కుమార్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఎంపీటీసీలు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

ఈదురు గాలులకు 15 ఇండ్లు ధ్వంసం

● దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన తాసీల్దార్

ధర్మారెడ్డిపల్లిలో ధ్వంసమైన ఇండ్లను పరిశీలిస్తున్న తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మే 25 : మండలంలోని ధర్మారెడ్డిపల్లిలో శుక్రవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు 3 ఇండ్లు పూర్తిగా, 15 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఆయా ఇండ్ల రేకులు ఎగిరి కిందపడ్డాయి. కరెంటు తీగలు తెగిపడ్డాయి. దెబ్బతిన్న ఇండ్లను తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఆర్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి శనివారం పరిశీలించారు. గంగాపురం వెంకటేశం, సుర్వి ముత్యాలు, ఎడ్ల పెంటయ్యకు చెందిన ఇండ్లు పూర్తిగా దెబ్బ తినగా, ఆమనగంటి బాలయ్య, సుర్వి యాదయ్య, రాజన్న పర్వతాలు, మాడుగుల హరిబాబు, కాటేపల్లి మల్లయ్య, కొమురెల్లి యాదయ్య, రత్నం భిక్షం, కాసుల సత్తయ్య, గుడుగుంట్ల మధు, ఆమనగంటి శంకరయ్యతోపాటు పలువురికి పాక్షికంగా దెబ్బతిన్నట్లు తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బాధితుల ఇండ్లను పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

గ్రూప్-1 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

● కలెక్టర్ హనుమంత్ జెండగే

భువనగిరి కలెక్టరేట్ : సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంత్ జెండగే

భువనగిరి కలెక్టరేట్, మే 25 : జూన్ 9న గ్రూప్–1 పరీక్ష సందర్భంగా సెంటర్లలో అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ హనుమంత్ కె.జెండగే అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఆయన గ్రూప్ –1 పరీక్షకు కావాల్సిన ఏర్పాట్లపై డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్‌చంద్రతో కలిసి సంబంధిత శాఖల సమన్వయ సమావేశంలో మాట్లాడారు. భువనగిరి పట్టణంలోని మదర్ థెరిసా హైస్కూల్, మాంటెస్సోరీ హైస్కూల్, దివ్యబాల విద్యాలయం హైస్కూల్, వెన్నెల ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, భువనగిరి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, పెంటాజీ నగర్‌లోని ఎస్ఎల్ఎన్ఎస్ కాలేజీ, పహాడీనగర్‌లోని శ్రీ నవభారత్ డిగ్రీ, పీజీ కాలేజీ, జాగృతి డిగ్రీ, పీజీ కాలేజీల్లో మొత్తం 9 సెంటర్లలో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. 3,349 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్ష ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండు రూట్ల ఏర్పాటుతో ఒక రూటులో 5 సెంటర్లు, ఇంకొక రూట్‌లో 4 సెంటర్లు ఉంటాయని చెప్పారు. పది మంది అబ్జర్వర్లు, 9 మంది డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్, 39 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు. వీరందరికీ రీజినల్ కోఆర్డినేటర్, జిల్లా నోడల్ అధికారి, పోలీసు నోడల్ అధికారుల సమన్వయంతో ట్రైనింగ్ నిర్వహిస్తారని అన్నారు. సీసీ కెమెరాల పనితీరును పరిశీలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్ ఎలక్ట్రిసిటీ, కుర్చీలు, బెంచీలు, ర్యాంపు తదితర వసతులు ఉన్నట్లు ధృవీకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, భువనగిరి ఆర్‌డీఓ అమరేందర్, ట్రాఫిక్ ఏసీపీ ఎం.ప్రభాకర్ రెడ్డి, ప్రొఫెసర్ బాలాజీ, మున్సిపల్ కమిషనర్ రామానుజులు రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, జిల్లా రవాణా అధికారి బి.సాయికృష్ణ, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకటేశ్వర్‌రావు, జిల్లా వైద్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.వంశీకృష్ణ, విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్‌చారి, ఆర్‌టీసీ డివిజనల్ మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, పరీక్షల విభాగం సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి పాల్గొన్నారు.

సభలు, సమావేశాలు నిషేధం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి బహిరంగ సభలు, సమావేశాలు, ప్రచారాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ జెండగే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ – ఖమ్మం– నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు ఈ నెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీలు ర్యాలీలు నిర్వహించకూడదని, ఎన్నికలకు సంబంధించిన విషయాలను టీవీలు, ఇతర మాధ్యమాల్లో ప్రదర్శించకూడదని, ఓటర్లను ఆకర్షించడం లాంటివి చేయరాదని తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

మోటకొండూర్ : ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. శనివారం మోటకొండూర్, ముత్తిరెడ్డిగూడెం, నాంచారిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కొనుగోలు కేంద్రాల్లోని స్టాక్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శాంతిలాల్, ఆర్ఐలు నరేశ్, వెంకటరామారావు, ఏఈఓ సంధ్య పాల్గొన్నారు.

మోటకొండూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ :

భువనగిరి కలెక్టరేట్ : వరంగల్– ఖమ్మం–నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 27 న శాసనమండలి ఉపఎన్నికకు జరిగే పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జండగే శనివారం ఒక ప్రకటనలో ఆదేశాలు జారీ చేశారు. ఇదే నియోజకవర్గ పరిధిలో ఓటరుగా ఉండి ప్రైవేటు యాజమాన్యాలు, వాణిజ్య సంస్థలు పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు ఉద్యోగులు విధులకు ఆలస్యంగా వచ్చేందుకు అనుమతి ఇవ్వాలన్నారు. లేదా వారు పని చేసే షిఫ్టులను సవరించడం, పనివేళల్లో వెసులుబాటు కల్పించడం ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని ఆయన ఆదేశించారు. ఉప ఎన్నిక ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఓటర్లందరూ వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, పారిశ్రమక సంస్థలు వారి ఉద్యోగులకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

పామాయిల్ సాగుకు భూముల పరిశీలన

అడ్డగూడూరు మండలం గోవిందాపురంలో పామాయిల్ సాగు చేయనున్న భూమిని పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారి నసీమా

మోత్కూరు, మే 25 : మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లోని పలు గ్రామాల్లో ఉద్యాన శాఖ అధికారి షేక్ నసీమా పామాయిల్ తోటల సాగుకు అవసరమైన భూములను పరిశీలించారు. శనివారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం, అడ్డగూడూరు మండలం గోవిందాపురంలో పలువురు రైతులకు చెందిన భూములను పరిశీలించినట్లు తెలిపారు. పామాయిల్ తోటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుందని, రైతులు వరికి బదులు పామాయిల్ సాగు చేపట్టాలని కోరారు. ఆమె వెంట రైతులు ఉన్నారు.

ఎర్రవరం ఆలయ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

● రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు పండుస్వామి కుటుంబం ఫిర్యాదు

కోదాడ రూరల్, మే 25 : మండలంలోని ఎర్రవరం దూళ్లగుట్టపై వెలసిన బాల ఉగ్రనరసింహస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన సూరేపల్లి హుసేన్ అలియాస్ పండుస్వామి, ఆయన కుటుంబాన్ని కులం పేరుతో దూషించిన ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం పండుస్వామి తండ్రి నాగయ్య, దళిత నాయకులు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొండపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. గట్టుపై స్వామి వెలసి ఉన్నాడని ప్రపంచానికి తెలిపిన దళిత బిడ్డ పండుస్వామి ఆలయం అభివృద్ధి చెందిన తర్వాత అంటరాని వాడిగా అవమానపరచడం అగ్రవర్ణ అహంకారంగా అభివర్ణించారు. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రావణ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

● ఎంపీడీఓ గిరిబాబు

కంప చెట్లను తొలగించే పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ గిరిబాబు

చిలుకూరు, మే 25 : మండల వ్యాప్తంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎంపీడీఓ గిరిబాబు తెలిపారు. శనివారం చిలుకూరు నుంచి బేతవోలు గ్రామానికి వెళ్లే డొంక దారిలో కంప చెట్లను, చెత్తాచెదారాన్ని తొలగించారు. పనులను పరిశీలించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరీపుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్యం అందించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

చౌటుప్పల్, మే 25 : ప్రభుత్వ దవాఖానలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని దవాఖానను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 16 మంది వైద్యులుకు గాను ఆరుగురే ఉన్నట్లు తెలిపారు. డయాలసిస్ సెంటర్ కూడా డాక్టర్ పర్యవేక్షణలో కాకుండా టెక్నీషియన్ ద్వారా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ పాషా, గడ్డం వెంకటేశ్, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ, గోపగాని లక్ష్మణ్‌గౌడ్, ఆకుల ధర్మయ్య, దాసు, శ్రీను, ఎండీ పాషా, ఎండీ జాని, శివకుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

తిరుమలగిరి, మే 25 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో శనివారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మహబూబ్ కుమారుడు అమీర్ (17) తొర్రూరు నుంచి తిరుమలగిరి వైపు ఆటోలో వస్తుండగా మండల పరిధిలోని తొండ శివారులో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

వడదెబ్బతో వృద్ధుడు మృతి

ఆత్మకూర్.ఎస్, మే 25 : వడదెబ్బతో వృద్ధుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కోటపహాడ్ గ్రామంలో శనివారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకన్న (75) బుధవారం ఉపాధి హామీ పనికి వెళ్లి వడబెబ్బకు గురయ్యాడు. వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురై శనివారం మృతి చెందినట్లు తెలిపారు.

విప్లవ పంథాను అందించిన నక్సల్బరీ పోరాటం

● ఇఫ్టూ జిల్లా కార్యదర్శి నాగయ్య

బొడ్రాయిబజార్ : విప్లవ జెండాను ఆవిష్కరిస్తున్న ఇఫ్టూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య

బొడ్రాయిబజార్, మే 25 : భారతదేశ పీడిత ప్రజలకు విప్లవ పోరాట మార్గాన్ని చూపిన నక్సల్బరీ పోరాటానికి 57ఏండ్లు నిండాయని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. శనివారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నక్సల్బరీ 57వ వార్షికోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. భూమి, భూక్తి, విముక్తి కోసం సాగిన నక్సల్బరీ పోరాటం అందించిన స్ఫూర్తితో దేశంలో హింస, అణిచివేత, పీడనలకు వ్యతిరేకంగా విప్లవ పోరాటాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. నక్సల్బరీ పోరాట స్ఫూర్తితో బలమైన విప్లవోద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల సైదులు, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యులు తడక మల్ల సంజీవరెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, పార్టీ సబ్ డివిజన్ నాయకులు బండి రవి, పెద్దింటి అశోక్‌రెడ్డి, పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పార్టీ పట్టణ నాయకులు దండి ప్రవీణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

వెలిదండలో..

గరిడేపల్లి : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వెలిదండ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నక్సల్బరీ 57వ వార్షికోత్సవాన్ని గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య మాట్లాడారు. ముందుగా నక్సల్బరీ పోరాటంలో అమరులైన వీరులకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, ఉపాధ్యక్షుడు శ్రీను పాల్గొన్నారు.

ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదు

సమావేశంలో మాట్లాడుతున్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

- ప్రభుత్వాన్ని ప్రశంసించేటోళ్లు కావాలా..? ప్రశ్నించేటోళ్లు కావాలా..?
- ఎవరు కావాలో పట్టభద్రులే నిర్ణయించాలి
- ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

యాదాద్రి భువనగిరి, మే 25 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటాయని, ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వ్యక్తి కావాలా..? ప్రశంసించే వ్యక్తి కావాలో ప్రజలే తేల్చాలన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోతే రేవంత్‌రెడ్డి హైదరాబాద్ దాటి బయట అడుగు పెట్టబోరని చెప్పారు. శనివారం భువనగిరి పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో అధికారంలో వచ్చిందని విమర్శించారు. దేశంలోనే ఐదు నెలల్లోనే ఫెయిలైన ప్రభుత్వంగా రికార్డు నెలకొల్పిందన్నారు. ప్రజా సమస్యలు, హామీల అమలుపై సర్కారుకు చిత్తశుద్ధి లేదన్నారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు సాగిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో తెగించి కొట్లాడే దమ్మున్న నాయకుడు అని పేర్కొన్నారు. రాకేశ్‌రెడ్డి మంచి మేధావి అని, బిట్స్ పిలానీలో గోల్డ్ మెడల్ సాధించారని, అమెరికాలో కోట్ల ప్యాకేజీతో ఉద్యోగం చేశారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం సమయంలో సొంత గడ్డకు సేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ–ఖమ్మం– వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రులు ఆలోచించి ఓటేయాలన్నారు. బ్యాలెట్ పేపర్‌పై రాకేశ్‌రెడ్డిపై ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి ఇబ్రహీం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించి శాసన మండలికి పంపించాలని కోరారు. విద్యావంతుడు రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే ప్రభుత్వంపై నిరుద్యోగుల పక్షాన పోరాడుతారని అన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పార్టీ పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్, ప్రధాన కార్యదర్శి, నీల ఓంప్రకాశ్, సురేశ్ పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలి

● మండల ప్రత్యేకాధికారి శ్యాంసుదర్

తుర్కపల్లి మండల కేంద్రంలోని యూనిఫామ్ సెంటర్‌ను సందర్శించి నాణ్యతను అడిగి తెలుసుకుంటున్న మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుదర్

తుర్కపల్లి, మే 25 : అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్ అన్నారు. శనివారం మండలంలోని దత్తాయిపల్లి, ఇబ్రహీంపూర్, వేల్పల్లి, జంగారెడ్డికుంటతండా, వెంకటాపూర్, ములకలపల్లి, జెతిరామ్‌తండా, పెద్దతండాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పనులను, తుర్కపల్లిలో విద్యార్థుల యూనిఫామ్ సెంటర్‌ను సందర్శించి నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తుర్కపల్లి, వాసాలమర్రిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయి, ఏపీఎం యాదగిరి, సీసీలు, సీఆర్‌పీలు, ఏఏపీ చైర్మన్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గుండ్లకుంట చెరువులో చేపలు మృత్యువాత

● కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రూ.10 లక్షలు నష్టం

మృత్యువాతపడ్డ చేపలు

చివ్వెంల, మే 25 : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ గుండ్లకుంట చెరువులో శనివ